Rajiv Gandhi University of Knowledge Technologies

# INVITATION

## Inauguration of English Language Lab

We cordially invite you to the inaguration of English language lab. The honour of your precious presence is requested. Thank you.

Regards
The Department of English

**Venue** : Humanities and Sciences Building

**Time** : 10:00 AM

**Date** : 23rd Nov 2016

# ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలి

## ట్రిపుల్ ఐటీ వీసీ సత్యనారాయణ




**ఇంగ్లిష్ లాంగ్వేజ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న వీసీ సత్యనారాయణ**

బాసర : ప్రస్తుత కాలంలో ప్రతి విద్యార్థికి ఇంగ్లిష్ భాషపై తప్పకుండా పట్టు ఉండాలని ట్రిపుల్ ఐటీ కళాశాల వైస్ చాన్స్‌లర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం కళాశాలలో శ్రవణ, ఉచ్ఛారణ సం బంధిత పరికరాలు, అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఇంగ్లిష్ భాషా ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భయాన్ని వీడి, సిగ్గు పడకుండా ఇంగ్లిష్ మాట్లాడేందుకు ప్రయత్నించాలన్నారు. సందేహాలు, సమస్యలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఇంగ్లిష్‌లో మాట్లాడడంతో జ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. సంభాషణా నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రయోజకులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ల్యాబ్‌ను ప్రారంభించి విద్యార్థులకు ఇంగ్లిష్ భాషపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో రాజేశ్వర్‌రావు, ఇంగ్లిష్ శాఖాధిపతి శంకర్ గుజ్జరి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాధనతోనే భాషపై పట్టు

## ట్రిపుల్‌ఐటీ వీసీ సత్యనారాయణ

బాసర: సాధనతోనే ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించవచ్చని ట్రిపుల్ ఐటీ వీసీ సత్యనానాయణ అన్నారు. బుధవారం బాసరలోని ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సౌకర్యార్థం ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంగ్లిష్ భాష పదాలను ఉచ్చరించే తీరును వినడం ద్వారా అవగాహన చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఆడియో, వీడియో విజువల్స్ ద్వారా ఇంగ్లిష్ నేర్పేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజేశ్వర్, ఆంగ్లశాఖ అధిపతి శంకర్ తదితరులు ఉన్నారు.

# సాధనతోనే భాషపై పట్టు

## ట్రిపుల్ఐటీ వీసీ సత్యనారాయణ

**బాసర:** సాధనతోనే ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించవచ్చని ట్రిపుల్ ఐటీ వీసీ సత్యనారాయణ అన్నారు. బుధవారం బాసరలోని ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సౌకర్యార్థం ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంగ్లిష్ భాష పదాలను ఉచ్చరించే తీరును వినడం ద్వారా అవగాహన చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఆడియో, వీడియో విజివల్స్ ద్వారా ఇంగ్లిష్ నేర్చేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజేశ్వర్, ఆంగ్లశాఖ అధిపతి శంకర్ తదితరులు ఉన్నారు.




ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న సత్యనారాయణ

సాక్షి
Thu, 24 November 2016
epaper.sakshi.com//c/14870690